

8లో..

## విమానాశ్రయాల్లో సదుపాయాలు కల్పించాలి

- పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య


# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 05 | సంచిక : 059
పేజీలు : 08 | వెల: రూ.5/-

గురువారం
ఫిబ్రవరి 12, 2026

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


# ఉత్కంఠ






## బ్యాలెట్ బాక్స్ లలో అభ్యర్థుల భవితవ్యం

- శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్
- ఏనుమాముల మార్కెట్ తోపాటు జనగామ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లిలో ఓట్ల లెక్కింపు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- స్ట్రాంగ్ రూం వద్ద మూడంచెల భద్రత



ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 మున్నిపాలిటీల్లో ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 3,34,272 మంది ఓటర్లకు గాను 2,63,283 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 80.64 శాతం పోలింగ్ నమోదైంది. అయితే అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, భారతీయ జనతా పార్టీలు తగ్గేదేలే అన్నట్లుగా పోటీలో పాల్గొన్నాయి. మొత్తం 260 కౌన్సిలర్లలకు గాను 1,077 మంది పోటీ పడ్డారు. వీరి భవితవ్యం బ్యాలెట్ బాక్స్ లలో నిక్షిప్తమై ఉంది. దీంతో అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. వరంగల్ లోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ తో పాటు పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్, డోర్నకల్, జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్, ములుగు ఓట్లను స్థానికంగా లెక్కించనున్నారు. భూపాలపల్లి ఓట్లను స్థానిక అంబేద్కర్ భవన్ లో తొర్రూరు ఓట్లను స్థానిక ఆర్యభట్ట స్కూల్ లో, మరిపెడ ఓట్లను స్థానిక సేయింట్ అగస్టీన్ స్కూల్ లో లెక్కించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూంలకు చేరుకున్న ఈవీఎంలకు కట్టుదిట్టమైన మూడంచెల భద్రత కల్పించారు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు2లో..




2లో..

## భయం వీడండి.. పరీక్షలకు సన్నద్ధంకండి

- జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు
- పదో తరగతి విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్



8లో..

## శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమం

- లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్
- రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా వరకు భారీ ప్రదర్శన
- కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలంటూ నినాదాలు
- పాల్గొన్న ఆల్ ట్రేడ్ యూనియన్స్



2లో..

## మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- ఆధ్యాత్మిక శోభతో రామప్పను సుందరీకరించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్